# తమ్ముడుకోసం



ఆ మాట వింటూనే ఎక్కడలేని కోపమూ వచ్చింది శేషగిరికి. కోపోద్రేకంతో ఆపాదమస్తకమూ కంపిస్తూండగా విసురుగా చెయ్యెత్తాడు కొట్టడానికా అన్నట్టు. తను ఎరిగి ఉన్నంతవరకూ భర్తలో అంత కోపం చూసి ఉండని రత్నం 'పాపిష్టిదాన్ని ఎందుకుచెప్పాను' అని బాధపడుతూ భయోద్వేగంతో గుమ్మం ఇవతలే ఆగిచూస్తూ ఉండిపోయింది. భర్త కంతకోపం వస్తుందని ఆమెకు తెలియదు. ఏదో నాలుగు కేకలేసి, లేదా ఓ చెంపదెబ్బతో కొడుకుని మందలిస్తారులే అనుకుంది గాని, ఇప్పుడు జరగబోయే ఘోరం. ఆమె కలలో కూడా ఊహించనటువంటిది. అందుకే భర్తను వారించాలని మనస్సు ఊరికే కొట్టుమిట్టాడిపో గొంతు విడలేదామెకు. పోనీ దగ్గరగా వెళ్ళి కొడుకు వంటిమీద పడే దెబ్బయినా తను భరిద్దామనుకుంటే, వేళ్ళు అతుక్కుపోయినట్టు కాళ్ళు కదలాడినవి కావు. నిస్సహాయంగా చూస్తూండిపోయింది ఆలా.

ఎడపిల్లలిద్దరూ భయకంపితులై గుమ్మంకి చాటు

## ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

### 1–2–67 నుంచి కొత్త ధరలు

వారపత్రిక ప్రచురణకు అవసరమైన న్యూస్‌ప్రింటులో అధికభాగం, ఇతర ముడి సరుకులు విదేశాలనుంచి దిగుమతి చేయవలసి ఉంది. రూపాయివిలువ తగ్గింపుమూలంగా సంభవించిన పరిణామాలు వార్తాపత్రికల ఆర్థికస్థితిని తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాయి. ఉత్పత్తి ఖర్చు విశేషంగా పెరిగింది. సుంకాల తగ్గింపు, వ్యాపార ప్రకటనలపై సర్‌ఛార్జి విధింపు వల్ల ఆ అదనపు ఖర్చులో కొంత భాగం మాత్రమే కలిసివస్తుంది. అందుచేత వారపత్రికల అమ్మకంధరలు పెంచడం అనివార్యమైంది.

ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీ మద్రాసు ప్రాంతీయ సంఘం నిర్ణయం అనుసరించి 1—2—1967 నుంచి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక అమ్మకం ధరలు, చందా రేట్లు ఈ క్రింది విధంగా ఉంటాయి:

ఒక ప్రతి — 40 పైసలు

| | స్థానికంగా | పోస్టుద్వారా |
|---|---|---|
| మూడు నెలలకు | రు. 5–20 | రు. 5–60 |
| ఆరు నెలలకు | రు. 10–40 | రు. 11–20 |
| సంవత్సరానికి | రు. 20–80 | రు. 22–40 |

—మానేజరు

నుంచి తొంగి చూస్తున్నారు.

"నేను గెంటలేదు, నాన్నా." చిన్న గొంతుతో వెక్కిళ్ళమధ్య అంటున్నాడు రఘు. "పట్టుకుందామని వెళ్ళేంతలోనే చిట్టి పడిపోయాడు..." తనదేమీ తప్పులేదని నిరూపించుకోబోయాడు వాడు.

"నువ్వు చూస్తూ ఊరుకున్నావు. అవునా?" గర్జించాడు శేషగిరి. విసురుగా ఎత్తిన చెయ్యి అదే వేగంతో వాడి పసిబుగ్గను తాకితే వాడి పని ఏమయ్యేదో గాని, ఏ అదృశ్య శక్తో అతని చెయ్యి పట్టుకుని ఠక్కున ఆపివేసినట్లు, ఎత్తినచెయ్యి ఎత్తినట్లే ఆగిపోయింది. అతని మనోద్వారం తెరుచుకుని ఎన్నిసంవత్సరాల క్రితమో జరిగిపోయిన ఒకానొక ఘోర సంఘటన అతని నేత్రాల ముందు తారట్లాడింది. ఆనాటి విషాద సంఘటన స్మృతిపథంలోకి రాగానే అతని కోపం మంచులా కరిగిపోయింది. ఆ స్థానంలోనే విషాదమూ, ఆవేదనా ముంచుకువచ్చాయి. తను ఏ స్థితిలో ఉన్నాడో మరిచిపోయి, ఉన్మాదునిలా ఊపిరాడనంటూ అక్కడే చతికిలబడిపోయాడు. ఇప్పుడు అతను కోపంతో గర్జించే శేషగిరి కాదు. అతని మనో దర్పణంలో రఘు వయస్సు కుర్రాడే కదలాడుతున్నాడు. భయంతో, వివరీతమైన దుఃఖంతో నోట మాట పెగలక విలవిలలాడుతున్నాడు.

పాతిక సంవత్సరాల క్రితం జరిగిన విషాద సంఘటన స్మృతిచిహ్నమైన ఆ దృశ్యం, అక్కడ అప్పుడు జరుగుతున్నట్లు అతని కనులముందు సాక్షాత్కరించింది.

పాతిక సంవత్సరాల క్రితం జరిగిపోయిన సంఘటన అది. పది సంవత్సరాలలోపు వయసులో ఉన్న శేషగిరి భయంతో, దుఃఖంతో మాట పెగలక నిలువు గుడ్లు వేసుకుని చూస్తున్నాడు. వాడికి ఏదో చెప్పాలని, తల్లిని సమాధానపరచాలని తపన. కాని అందుకేమాత్రమూ అవకాశం ఇవ్వలేని తల్లి విపరీతమైన కోపంతో, కట్లలు తెంచుకుని పొంగుకువచ్చే దుఃఖోద్వేగంతో వణికిపోతూ అతన్ని నిలువునా శపించేలా చూస్తూన్నది. తల్లి కాస్త కోపావేశం తగ్గితేగాని తన మాట వినదని వాడికి తెలుసు. కాని ఆమె కోపం కొస్తకూడా తగ్గలేదు. "నేను అనుకుంటూనే ఉన్నాను, ఎప్పుడో వాడి ప్రాణాలు నువ్వే తీస్తావని. చివరకు నా అనుమానమే నిజం చేశావు." క్షోభించే హృదయంతో ఆమె ఆగి ఆగి అంటూ కన్నీరు కారుస్తూంటే, శేషగిరి చిన్ని హృదయం విలవిలా కొట్టుకుంది. "అమ్మా, అమ్మా; ఇంకెప్పుడూ అలా చేయను. నమ్మూ, నా మాటా నమ్ము" అని గట్టిగా అరిచి చెప్పాలని, తల్లి కాళ్ళను పెనవేసుకోవాలని మహా ఆరాటపడినా, అప్పటికే తల్లి చిన్నని భుజంమీద వేసుకుని వీధిలోకి వెళ్ళిపోయింది. శూన్యంగా ఉన్న గదిలో నిస్సహాయుడిలా నిల్చుండిపోయిన శేషగిరి గొంతులోంచి "నేను...నేను... వాడిని గెంటలేదమ్మా. వాడే పడిపోయాడు. నేను చూడలేదు" అన్న వాక్యాలు తడబడుతూ వెలువడ్డాయి. ఏమైనా శిక్ష విధించడానికి తల్లి అక్కడ ఉంటేకదూ!

'మరి మీ తమ్ముడు ఆ స్థితికి రావడానికి కారకులెవరు?' ఎవరో భీకరంగా గర్జించినట్లయింది.

అవును. తన నిర్లక్ష్యంవల్లే వాడికా స్థితి వచ్చింది. రవి అరుస్తూనే ఉన్నాడు "మా చిన్ని బైటకు పోతున్నాడురా. ముందు వాడిని చూసిరా" అని. తను వింటేగా. అప్పుడేగాని తను జాగ్రత్తపడితే తమ్ముడి స్థితి అంత హృదయవిదారకంగా మారేదే కాదు. కాని తనిగాడు నెత్తిమీద ఉంటే తనకా మాటలెలా విని పిస్తాయి? తమ్ముడిమీద ఎంత ప్రేమా, అభిమానమూ ఉన్నా అనుమానముయంలో, తిండి సమయంలో మాత్రం వాడు కంటిలో నలుసులా అనిపిస్తాడు. అందుకే అంత నిర్లక్ష్యం, నిరాదరణాను వాడంటే తనకు.

"నా ఇష్టం, నా తమ్ముడు. మీరెవరు వాడిని గురించి చెప్పడానికి?" కోపంగా ఎదురు తిరుగుతాడు. అప్పుడే కాదు. తన రక్తాన్ని పంచుకొని పుట్టినవాడు, తనకంటె ఎనిమిదేళ్ళు చిన్నవాడు, ఇద్దరి చెల్లెళ్ళ తరవాత కడసారపువాడుగా మిగిలిన ఆ నలుసుమీద శేషగిరికి అకారణంగానే కోపం వస్తూంటుంది; ఈర్ష్య కలుగుతుంది. కారణం చెప్పుకోలేనంత కసి పుడుతుంది.

దానికంతా కారణం? వాడు పుట్టకముందు తల్లిదండ్రుల ప్రేమాభిమానాలను చూరగొంటూ వచ్చాడు తను. కాని వాడు పుట్టాడు. తన సర్వాధికారాలను కోల్పోయాడు. వాడి ఇంటికి అతిథిగా రాని క్రితం తనంటె ఎంతో ముద్దుముద్దుగా చూసే అమ్మా నాన్నా, ఇరుగు పొరుగు అందరూకూడా— వాడు పుట్టిన వేళావిశేష మేటువంటిదో గాని వాడిని చూస్తూనే దాసులైపోయారు. తనకంటె అందంగా బొద్దుగా ముద్దుగా ఉంటాడు వాడు. అందుకే కాబోలు అందరూ వాడంటే అంత ముచ్చట పడతారు. ఇదివరకు తనవాడు అనుకునేవారంతా ఇప్పుడు వాడిమీదే మొగ్గుతున్నారు. ఆ అభిమానం చూస్తే శేషగిరికి తమ్ముడిపై అకారణంగానే ద్వేషం పెరిగిపోసాగింది.

తనతో ఆడుకోవడానికి వచ్చిన సావాసగాళ్ళుకూడా ఆట సంగతి మరిచిపోయి "మీ తమ్ముడు చూడరా ఎంత ముద్దువస్తూ ఉన్నాడో. వాడిని తీసుకురారా, ఆడుకుందాము" అంటూంటే, శేషగిరికి కోపం ముంచుకు వచ్చేది. "నేనా ముఖ్యం? తమ్ముడా?" అని చీత్కారం చేసేవాడు.

చెల్లెళ్ళిద్దరూ "అన్నయ్యా, అన్నయ్యా" అని తిరిగేవారు. ఇప్పుడు "మా తమ్ముడు, మా తమ్ముడు" అని వాడి చుట్టూ తిరుగుతున్నారు.

నాన్నగారు సరేసరి. ఆఫీసునుంచి వస్తూనే బట్టలైనా మార్చుకోకుండా "చంటి ఏడిరా? కనిపించడేం? ఇలా తీసుకురండి" అని కలవరిస్తూనే వాడిని ఎత్తుకుని ముద్దుచేసేవరకూ ఊరుకోరు. ఇదివరకూ ఈ ఆప్యాయత అంతా తనే అనుభవించాడు. కాని... కాని ... ఇప్పుడు ఆ స్థానం తమ్ముడు అనుభవిస్తూంటే శేషగిరి చిన్న హృదయం ఈర్ష్యతో కొట్టుకున్నది. అందరూ తనని ఒంటరిగా వదిలేశారని, తనంటే నాన్నకి ప్రేమ లేదని, అందుకే తమ్ముడి నంత ప్రేమగా చూసుకుంటున్నారని భేదభావం ఆ పసిహృదయంలో చోటు చేసుకుంది. మొదట తను పొందిన ఆప్యాయతను గుర్తు చేసుకుంటూ తమ్ముడితో సమానంగా పాలుపంచుకోవాలనే అభిప్రాయంతో తండ్రి ఒడిలో చేరబోయేవాడు. కాని, తండ్రి వాడిని చీదరించుకుంటూ, "ఛీ, పోరా వెధవా. చిన్న పాపాయిలా ఒళ్ళో

దేవత్వానికి సన్నిహితమైనది అమాయక త్వం. కనుకనే అమాయకులైన పిల్లలు దైవ సమానులని అంటారు. అమాయికులే అయినా తమను ప్రేమించే వారెవరో, ద్వేషించే వారెవరో చూసీ చూడటంతోనే తెలుసుకోగల శక్తి పిల్లలకు పుట్టుకతోనే అలవడుతుంది. వారిని మభ్యపెట్టడం సాధ్యమూ కాదు.

---

కూర్చోడానికి సిగ్గు లేదూ? పోయి చదువుకోరాదూ అన్నగాడిలా తిరక్కపోతే?" అనే కేకలే మిగులుతాయి వాడికి. అప్పుడే తనకు తమ్ముడికి మధ్య ఎంత వ్యత్యాస ముందో ఆలోచనకు వస్తుంది.

తల్లి పనిసందట్లో ఉండి, "తమ్ముడిని కాస్సేపు ఆడించరా" అని పురమాయిస్తుంది. తినడానికూడా ఏదో పెట్టి మరీ పంపిస్తుంది వాళ్ళని. ఒక్క గుటక తోనే తన వాటా కాళీచేసిన శేషగిరి తమ్ముడి వాటా కూడా తీసుకుని గప్‌చిప్‌గా గొంతులో వేసుకుంటాడు. తమ్ముడు ఆటలసందట్లో ఉంటే ఏమీ అనడు. ఒకవేళ వాడూ తిండిధ్యాసలో ఉన్నట్లయితే చేతిలో వస్తువు పోగానే గుయ్‌మంటూ ఆరున్నొకటో రాగం అందు కుంటాడు వెంటనే. శేషగిరి అభిప్రాయం 'తల్లి ఏ మూలో పని చేసుకుంటూ ఉంటుందిలే. వాడి ఏడుపు అమ్మదాకా వెళుతుం దేమిటిలే' అని. కాని, ఎంత పనిలో ఉన్నా తల్లి మనసు బిడ్డల చుట్టూనే తిరుగుతుందని వాడికి తెలియదు. తమ్ముడి గొంతు వింటూనే తల్లి సుడిగాలిలా దూసుకువస్తుంది విసురుగా, "వెధవా, చిన్నపిల్లల్ని ఆడించడంకూడా తెలియదేమిరా నీకు?" అని తిడుతూ.

'అమ్మకి వాడంటే అంత ప్రేమ ఎందుకో? వాడు కాస్సేపన్నా ఏడవకూడదన్నమాట!' కసిగా గొణుక్కుం టాడు శేషగిరి.

తమ్ముడు ఎంత అల్లరి చేసినా, గిన్నెలు — స్టీలుగిన్నె లైనా — సరే పగలగొట్టినా, కుర్చీలు బల్లలు విరగ గొట్టినా వాడి నేమీ అనరు. పైగా ఓపిగ్గా వా డెంత అల్లరిచేసినా అదంతా ముద్దుకిందే జమకట్టి ఆనం దిస్తారు. అదే అల్లరి తను చేస్తే కాస్తకూడా భరించ లేరు. చడామడా తిడుతూ ఒక్కోసారి బడితెబాజా కూడా చేస్తారు. 'అమ్మ కీమధ్య ఊరికనే కోపం వస్తున్న దెందుకనో? ఒక్క తమ్ముడి విషయంలో తప్ప తతిమ్మా అందరినీ విసుక్కుంటూనే ఉంటుంది. ఛ, అమ్మ మంచిది కాదు' అనుకుంటుంటాడు శేషగిరి.

తను అడిగిన వస్తువు త్వరగా ఇవ్వకపోతేనో, తనను దండించినప్పుడో అమ్మమీద కోపం వస్తుంది వాడికి. అప్పుడు అమ్మ మనసును నొప్పించాలని అనుకుం టాడు. అందుకు సాధనంగా తమ్ముడు ఉపయోగ పడతాడు. తమ్ముడు ఏడిస్తే అమ్మ బాధపడుతుందని వాడికి తెలుసు. అందుకే వాడిని గిచ్చో, పడగొట్టో పారిపోతాడు. తమ్ముడు గునగున నడుస్తూ వస్తూంటే వాడిని ముందుకు నెట్టి వినోదిస్తాడు శేషగిరి. బోర్లాగా పడిన తమ్ముడు మొకాళ్ళు, మోచేతులు చితగ్గొట్టుకుని, ముఖమంతా నెత్తురుమయం చేసుకుని ఇల్లెగిరిపోయేలా ఏడుస్తాడు. వాడి ఏడ్పుకి శేషగిరే కారణమని చూడకుండానే తెలుసుకున్న తల్లి వాడిని తీవ్రంగా దండించా లనుకుంటుంది. కాని, ఆ కాస్సేపటికే ఆమె కోపం చల్లారిపోతుంది.

శేషగిరికి తమ్ముడిపై ముద్దువచ్చే సమయాలూ లేకపోలేదు. తను స్కూలునుంచో, ఆటలనుంచో ఇంటికి వస్తూంటే తన గొంతు వింటేనే చాలు, ఎక్కడ ఉన్నా గబగబ పరుగెత్తుకుంటూ 'అన్నా, అన్నా' అని పిలుస్తూ వచ్చే తమ్ముడంటే మహా ముద్దు. ఇంట్లో అమ్మ, నాన్న, చెల్లెళ్ళలో ఎవరో ఒకరు ముద్దుగా కేకలు వేసినప్పుడో, లేదా కసురుకుంటేనో శేష గిరి కాళ్లను చుట్టేసుకుని, "అమ్మ కొత్తి, అక్క కొత్తి" అని వచ్చీరాని మాటలతో ముద్దుగా చెబుతూంటే ఆ సమయంలో తమ్ముడిపై ఎక్కడలేని ప్రేమా, అభిమానమూ పుట్టుకువస్తాయి శేషగిరికి.

'తను సన్నగా, పొడవుగా చామనచాయతో, గుంట్లు కొట్టినట్లున్న ముఖంతో వికారంగా ఉంటే, తమ్ముడు కాస్తలో కాస్తన్నా తన పోలిక లేకుండా పసుపతొన రంగులో బొద్దుగా, ముద్దుగా ఉంటాడు. అందుకే వాడంటే అందరికీ అంత ఇష్టం. అలా తనెందుకు లేడూ? తనూ అలాగే ఉంటే అందరూ తననికూడా ముద్దు చేసేవారేమో! అన్నా తమ్ముళ్ల రూపాల్లోనే ఇంత పక్షపాతం ఎందుకో ఆ దేవుడికి?' ఇదీ శేషగిరి అంతర్గత వేదన. ఆ వేదన మరోరూపంగా ప్రదర్శించి తల్లి కోపానికి గురి అవుతూంటాడు.

ఆ రోజు శేషగిరి పొరపాటు కారణంగా నీళ్లతొట్టెలో పడి ఉక్కిరిబిక్కిరి అయిన చిన్న కొడుకును చూస్తూంటే తల్లికి మతే పోయింది. అనాలోచితంగానే నోరు జారింది, "ఎప్పుడో వాడి ప్రాణాలు నువ్వే తీసేలా ఉన్నావు" అని. కొన్ని రోజులన్నా జరగకముందే ఆ మాట నిజంచేసి చూపెట్టాడు శేషగిరి.

ఆ రోజు అమ్మ మామూలుగానే శేషగిరి చేతికి చిన్న కొడుకునప్పచెప్పి, "కాస్సేపు ఆడించరాలలాతీసుకెళ్లి" అని తను పని చేసుకోసాగింది. కొన్ని నిమిషాలన్నా గడిచాయో లేదో ఎదురింటివారబ్బాయి చైతన్యవిహీను డైన చిన్నకొడుకును చేతులమీద వేసుకుని రావడం, వెనకాతే శేషగిరి ఖిన్నవదనంతో రావడం అంత దూరా న్నుంచే చూసి కొన్ని నిమిషాలు నోట మాట రాక కొయ్యబారిపోయింది తల్లి. తరవాత ఎలాగో తేరుకుని, "ఏమయ్యింది, నా బాబుకి, ఏమయ్యింది?" అంది ఏడుపు దిగమింగుతూ.

శేషగిరివాళ్లు ఆడుకుంటూంటే వాడు బయటికి వెళ్లి బండికింద పడిపోయాడుట. తీసుకువచ్చిన అబ్బాయి తన బాధ్యత అంతే అన్నట్లు వెళ్ళిపోయాడు. రక్తపు మడుగులో కొన ఊపిరితో కొట్టుకుంటున్న తన చిన్నారి కొడుకును చూస్తుంటే ఆమెకు మతే పోయినట్లయింది. తన ప్రాణాన్ని ఎవరో బలవంతాన లాగుతున్నంత బాధతో, ఆవేదనతో నిలువెల్లా కంపించి పోసాగిం దామె. ఆ రాక్షసుడు ఎవరోకాదు. వాడు...వాడు తన ఎదురుగానే ఉన్నాడు శేషగిరి రూపంలో. పెద్ద కొడుకుమీద కోపం, ద్వేషం విపరీతంగా ఘుంచుకు

---


## ఎమ్. ప్రభావతిదేవి


అందమైన, సుకుమారమైన
కేశములకొరకు ఎల్లప్పుడు
ప్రెసిడెంట్
వెజిటెబుల్
హేర్
ఆయిల్‌నే
వాడండి




శ్రీ రాథోడ్
ట్రేడింగ్ కంపెనీ మద్రాస్-1.

ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్ల రకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొ కటి లేదు. వివరములు ఉచితం.

TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.

3 నెలలవరకు ఉచిత బహుమతి



స్త్రీల సౌందర్యము. కాశ్మీర్ ఆర్టు చీరెలు. ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు, రంగులలో సీజనుక తాజాగా వచ్చినవి. పెద్ద సైజు. మావద్దమాత్రమే ఉన్నవి. వెల సిల్క్ చీరె 1 రు. 11/-లు, 2 చీరెలు రు. 20/-లు; 3 చీరెలు రు. 28/-లు; 4 చీరెలు రు. 36/-లు; రెండు లేక ఎక్కువ చీరెలు ఆర్డరిచ్చినవారికి ఒక బ్లౌజుముక్క ఉచితం. ఆర్డరు పోస్టు పార్సెలుద్వారా పంపబడును.

ARVIND AGENCIES (WAPV-22)
Post Box 1408, Delhi-6.

వచ్చాయి. కానీ... కానీ, ఏమీ చేయలేదు వాడిని. నాదా తన బిడ్డే. పిచ్చిదానిలా ఆక్రోశిస్తూ చిన్నాడిని ఒడిలోకి లాక్కుంది.

ఆనాటితో ఆ ఇంటి శాంతి సౌఖ్యాలన్నీ దూరమైపోయాయి. సరసపరిహాసాలకు, విందు వినోదాలకు ఆ ఇంట్లో స్థానం లేకుండాపోయింది. పూర్తిగా మారిపోయిన ఆ వాతావరణంలోంచి పెద్దదిక్కులన్నీ వెళ్ళిపోయాయి. కన్నుమూసే క్షణంవరకూ తల్లి తనని ఆప్యాయతగా పలకరించడంగాని, మాట్లాడటం గాని ఎరగడు శేషగిరి. చివరి క్షణంవరకూ తల్లి అభిప్రాయం మార్చాలని, ఆమె అభిమానాన్ని పొందాలని ఎంతగానో పరితపించాడు. కాని, అంతా నిష్ఫలమే అయింది. పెద్దవాడు అలా నిర్లక్ష్యం చెయ్యకపోతే చిన్నబిడ్డ తన కడుపులో చిచ్చుపెట్టి, ఆరని మంట రగిల్చిపోయేవాడు కాదనే తల్లి అభిప్రాయాన్ని, అనుమానాన్ని ఎవరూ మార్చలేకపోయారు.

అంతేకాక చావుపుట్టుకలు ఒకరి ఇష్టానిష్టాల మీద ఆధారపడి ఉండవనీ, అంతా దైవనిర్ణయం ప్రకారమే జరుగుతుందనీ, మనిషిగా జన్మించినప్పుడే మృత్యువుకూడా అతని వెన్నంటే తిరుగుతుందనీ, దానిని తప్పించుకోవడం ఎవరితరమూ కాదనీ, కర్మానుగతంగా తన పాత్ర అభినయించిపోతాడనీ ఆమెనెవరూ నమ్మించలేకపోయారు.

తమ్ముడిమీద బెంగతోనే తల్లి చనిపోయిందని శేషగిరి చాలా బాధపడ్డాడు. అమ్మ వాడి నెంతగా ప్రేమించిందో! తను పాపిష్టివాడు. అందుకే ఇద్దరి మృత్యువులకు కారకుడైనాడు. ఈ దిగులే అతనికి మిగిలిపోయిన సంపద.

ఆరోజు తనేగనక అలా నిర్లక్ష్యం చెయ్యకపోతే తమ్ముడు తప్పకుండా బ్రతికేవాడే. అమ్మ, నాన్నకూడా బ్రతికేవారే. అంతా ఉంటే ఈనాడు తన కుటుంబం ఎంత శాంతిసౌఖ్యాలతో తులతూగేదో! ముఖ్యంగా తమ్ముడు ఈపాటికి తనంతవాడై పెద్ద చదువులు చదివి ఉన్నతమైన పదవుల్లోకి ఎక్కుతూ ఎంత పేరు ప్రతిష్ఠలు సంపాదించేవాడో! వాడికి పెళ్ళి అయ్యేది. పిల్లలతో కుటుంబం వృద్ధి అయ్యేది. ముఖ్యమైన పర్వదినాల్లో వాడు తన కుటుంబసమేతంగా తరలివచ్చి తనకు కన్నులపండుగ చేసేవాడు. తనకూ ఓ తమ్ముడు తోడు ఉన్నాడని, హోదాగల ఉద్యోగం చేస్తున్నాడని నలుగురికీ చెప్పుకోవడంవల్ల ఎంత ఆనందం, ఎంత గర్వం కలుగుతాయో! కుటుంబ నిర్వహణలో వాడెంత తోడుగా ఉండేవాడో! తలుచుకుంటేనే ఇంత గర్వంగా, సంతోషంగా ఉన్నదే, నిజంగా ఆ తోడేగాని బ్రతికి ఉంటే...? ప్చ్, ఏం లాభం? తను అంత అదృష్టానికి నోచుకోలేదు. 'ఇప్పుడు గతాన్ని తలుచుకుని దుఃఖపడటంతో లాభం ఏమిటి?' అంతరాత్మ తీవ్రంగా మందలించింది. 'అవును. తెలిసీ తెలియని వయస్సులో మూర్ఖునిలా ప్రవర్తించి జీవితంలో తీరని లోటు కల్పించుకున్నాను. నాలాగే నా కొడుకూ అవివేకంగా ప్రవర్తించకుండా ఇప్పటినుంచే జాగ్రత్త పడతాను' అనుకున్న శేషగిరి చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకుని రఘు ముఖంలోకి చూసి చిన్నగా మందహాసం చేశాడు.

నాన్న తనను కొట్టేస్తాడేమో అని బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్న రఘు తండ్రి ముఖంలోని మార్పుకు ఆశ్చర్యంతో స్తంభీభూతుడై అలాగే చూడసాగాడు. వాడు మరింత తెల్లబోయేలా శేషగిరి వాడిని రెండు చేతులతో పట్టి ఒడిలో కూర్చోపెట్టుకుని కళ్ళను కప్పే క్రాపు పైకి సరిచేస్తూ, "చూడు, బాబూ" అన్నాడు గోముగా.

'ఏమిటి, నాన్నా' అన్నట్లు కళ్ళెగరేశాడు రఘు.

"చిట్టి ఇంకా చిన్నవాడు కదమ్మా. వాడికి ఏ ప్రమాదమూ, ఏ దెబ్బలూ తగలకుండా చూసుకోవలసిన బాధ్యత అన్నయ్యవు నీదే సుమా. చూస్తావు కదూ?" అని అడిగాడు.

"తప్పకుండా, నాన్నా." 'నా మాట నమ్ము' అన్నట్లు దృఢసంకల్పంతో అన్నాడు రఘు.

"నాకు కావలసింది అదేరా, బాబూ. మీ ఇద్దరూ నాకు రెండు నేత్రాలు. ఆ నేత్రాల్లో ఏది పోయినా నాకు బాధే. ఇద్దరూ ఒకే రక్తాన్ని పంచుకుపుట్టారు. మీ రిద్దరూ ఎంతో ప్రేమగా, స్నేహంగా మసులుకోవాలని నా కాంక్ష. ఈ ప్రపంచంలో ఎంత సంపద ఉన్నా మన రక్తాన్ని పంచుకుపుట్టిన తోబుట్టువే అన్నిటికన్నా ఎన్నదగిన సంపద. ఆ సంపద ఉండీ పోగొట్టుకున్నవాడు ఎంతో దురదృష్టవంతుడు." ఎక్కడో దూరాన్ని చూస్తూ నెమ్మదిగా గొణిగాడు శేషగిరి. ★

# వార ఫలాలు

## 1-2-67 మొదలు 7-2-67 వరకు

### మేషం (అశ్వ. భర. కృత్తి 1 పా.)

ఈ వారంలో ప్రతిబంధకాలే కొంచెం పైచేయిగా ఉంటవి. ధనసంబంధమైన సర్దుబాట్లలో శ్రమ తోచవచ్చు. నమ్మినవారివల్ల పనులు జరగవు. మరొక మార్గాన మీ ప్రయత్నం ఫలించి అవసరములు గడుస్తవి. వృత్తిలో బాహ్యాడంబరం బాగా ఉంటుంది. కొత్తదారులలో అభివృద్ధికి తోడ్పడు అవకాశాలు, ఆశలు కనుపిస్తూ ఉంటవి. కాని, ప్రత్యక్షంగా జరిగే ప్రయోజనమాత్రం అంతగా కనుపించదు. విముఖత తగదు. ప్రయత్నాలు మానకండి. కుటుంబంలో తరుచుగా అనారోగ్యదోషాలు కనుపిస్తూ నాటంతట అవే సమసిపోతుంటవి. అన్నిటికీ ఓర్పు మిగుల అవసరం.

### వృషభం (కృత్తి 2,3,4 పా., రోహి. మృగ 1,2 పా.)

ఏ లోపం లేని సమయం. వృత్తిలో మాట చలామణి, మర్యాద మన్ననలు బాగుంటవి. ధనలోపం కూడా కనుపించదు. కాని, మీ మనసుకుమాత్రం ప్రశాంతత ఉండదు. నూతన ప్రయత్నాలలో ఫలితం అందీ అందకుండా, ఆశ వదలకుండా వేధిస్తూ ఉంటుంది. తరుచు ప్రయాణాలు, ఖర్చులు విశేషంగా ఉంటవి. కుటుంబ విషయాలలోకూడా ఎప్పుడెప్పుడు ధనసంబంధమైన ప్రత్యేక అవసరములు పైబడుతూ సర్దుబాట్లనుగూర్చి శ్రమ కనబరుస్తుంది. దైవానుగ్రహమున ప్రత్యక్షంగా జరిగే ఇబ్బందులు ఏమీ ఉండవు. ఎదురుచూస్తున్న ఆదాయం సమయంలో చేతికి అంది అవసరములు గడుస్తవి. 5, 6 తేదీలలో ప్రయాణ మూలకమైన శ్రమ, స్వల్పమైన అనారోగ్యం.

### మిథునం (మృగ 3,4 పా. ఆరు. పున 1,2,3 పా.)

ప్రత్యక్షంగా జరిగే అపకారం ఏదీ లేకున్నా మనసుకు ప్రశాంతతమాత్రం కనుపించదు. శ్రమ పడుతున్న విషయాలలో ఫలితం చేతికి అందీఅందకుండా భ్రాంతి వదలకుండా వేధిస్తూ ఉంటుంది. తరుచు ప్రయాణాలు, ఖర్చులు విశేషంగా ఉంటవి. దైవానుగ్రహమున ధనలోపం కనుపించదు. ఏదోవిధముగా డబ్బు సమయంలో చేతికి అందుతూ అవసరములు గడిచిపోతుంటవి. వృత్తి వ్యాపార కార్యకలాపాలన్నీ యథాక్రమంలో గౌరవస్థితికి లోపంలేకుండా సాగిపోతుంటవి. కుటుంబవిషయాలు ఏదోరూపంలో కొంత అశాంతికి కారణమవుతుంటవి. అన్నిటికీ ఓర్పు మిగుల అవసరం. వారాంతానికి మీ ప్రయత్నం ఫలించి కార్యరూపంలో కొంత మేలు జరుగుతుంది.

### కర్కాటకం (పున 4 పా., పుష్య., ఆశ్లే.)

మధ్య మధ్య వచ్చే ఆటంకాలను, విరోధుల బెదిరింపులను లెక్కచేయవద్దు. నిరుత్సాహపడకుండా మీ ప్రయత్నం కొనసాగించండి. వారాంతానికి పరిస్థితులు అనుకూలించి కార్యరంగంలో కొంత ప్రయోజనం సాధించగలుగుతారు. వృత్తిలో తరుచుగా శత్రుభావం ఏర్పడుతూ ఉంటుంది. కాని మీ పరిస్థితికి ఎట్టి భంగమూ రాదు. శత్రువులతోబాటు అన్నివిధాలా అభిమానించి ఆదుకొనే మిత్రులుకూడా ఉంటారు. ఆదాయం చేతికి అందీఅందకముందే ఖర్చులు కాచుకొని ఉంటవి. స్థిరాస్తికి సంబంధించిన పనులలో అనుకూలత లభిస్తుంది. 5, 6 తేదీలలో వ్యవహారానుకూలం, అవసరమైన ధనసహాయం లభిస్తవి.

### సింహం (మఖ. పూ ఫ. ఉ. ఫ. 1 పా.)

మనోధైర్యంకొలదీ భారమైన పనులకు దిగటం సంభవిస్తుంది. అయితే అవి సవ్యంగా ముందుకు సాగక మీ శక్తిని పరీక్షిస్తుంటవి. ఖర్చులను సమర్థించుకొనటం ఎప్పటికప్పుడు శ్రమగానే తోస్తుంది. ఈ వారంలోకూడా ఎదురుచూడని ఆటంకాలు సిద్ధమై కార్యవిలంబన తప్పకపోవచ్చు. దైవాను

పెద్దిభొట్ల కోటయ్యశాస్త్రి